క్లుప్తంగా

అన్నసమారాధన

కైకలూరు: శ్రీరామనవమి వేడుకలు ముగించుకున్న ఆటపాక మెయిన్‌రోడ్ రామాలయం వద్ద 2,000 మందికి శనివారం అన్నసమారాధన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) హాజరయ్యారు. స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి ఏటా ఇక్కడ శ్రీరామ నవమి వేడుకలు నిర్వహించడం అభినందనీయమని డీఎన్నార్ అన్నారు. కార్యక్రమంలో నాయకులు పంజా రాంబాబు, శింగంశెట్టి రాము, బావిశెట్టి నాగేశ్వరరావు, సిహెచ్. రాము, కన్నా సాంబయ్య, చిల్లుముంత శ్యామలరావు, ముక్కెళ్ల పెద్దిరాజు పాల్గొన్నారు.

సామూహిక కుంకుమ పూజ

జమీదగ్గుమిల్లి(పామర్రు): తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో మూడు రోజులుగా మండలంలోని జమీదగ్గుమిల్లిలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమాలు శనివారంతో ముగిశాయి. ఆలయంలో రామాయణ, మహా భారత, భగవద్గీత ఉపన్యాసాలను కలపలపల్లి బాలసుబ్రమణ్యం ప్రతి రోజు నిర్వహించారు. శనివారం ఆలయంలో భక్తులతో సామూహిక కుంకుమ పూజాధికాలను చేశారు. ప్రోగ్రాం అసిస్టెంట్ సీవికె ప్రసాద్, ఆలయ అర్చకులు ఆర్.ప్రసాద్, ఆలయ కమిటీ సభ్యులు ఎస్.శ్రీనివాస్, చెన్నారాయుడు, ఉమ్మడిశెట్టి నాని పాల్గొన్నారు.

రైతు నాయకుడికి ఎమ్మెల్యే పరామర్శ

పామర్రు: గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ రైతు నాయకుడు దేవిరెడ్డి భాస్కరరెడ్డి పొలం పనులు నిర్వహిస్తుండగా గుంటలో కాలు విరిగింది. ఈ నేపథ్యంలో జగనన్న ఆరోగ్యశ్రీ పథకం ద్వారా కాలుకు శస్త్ర చికిత్స చేశారు. ప్రస్తుతం ఇంటి వద్దనే ఉంటున్నారు. శనివారం స్థానిక శాసన సభ్యులు కైలే అనిల్‌కుమార్ భాస్కరరెడ్డి ఇంటికి వెళ్లి ఆయన్ని పరామర్శించారు. వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, ఆర్బీకే మండల అధ్యక్షుడు ఆరుమళ్ల శ్రీనాథ్‌రెడ్డి, నాయకులు బొమ్మారెడ్డి మాధవరెడ్డి, కూనంపెద వెంకటరెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో టీడీపీ శ్రేణుల చేరిక



మండవల్లి: మండలంలోని సింగనపూడి నుంచి పీఏసీఎస్ అధ్యక్షుడు బొమ్మనబోయిన వరప్రసాద్, వైఎస్సార్ సీపీ యువ నాయకుడు పెద్దిరెడ్డి తేజా ఆధ్వర్యంలో టీడీపీ నాయకుడు చెరుకూరి బాబు తన అనుచరులతో ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ సమక్షంలో శనివారం వైఎస్సార్ సీపీలో చేరారు.

బాలుడి వైద్యానికి ఆర్థిక సాయం



భవానీపురం(విజయవాడపశ్చిమ): కృష్ణాజిల్లా కలిదిండి మండలానికి చెందిన ఊసల భోగేశ్వరరావు, నాగమణి దంపతులు వ్యవసాయ కూలీలుగా జీవిస్తున్నారు. వారి 8 ఏళ్ల కుమారుడు ఊసల దీక్షిత్ మెదడులో ఇన్‌ఫెక్షన్ ఏర్పడి అది వెన్నుపూస వరకు చేరటంతో నగరంలోని ఒక ప్రైవేట్ హాస్పిటల్‌లో ఎమర్జెన్సీ వార్డ్‌లో చికిత్స పొందుతున్నాడు. ఈ క్రమంలో బాలుడి తల్లిదండ్రులు దీవెన ఫౌండేషన్ సభ్యులను సహాయం కోసం ఆశ్రయించారు. దీంతో ఫౌండేషన్ గ్రూప్ సభ్యులు పటమట కానిస్టేబుల్ రమణ, ట్రాఫిక్ కానిస్టేబుల్ నాగేంద్ర, కానిస్టేబుల్ బ్రహ్మం శనివారం హాస్పిటల్‌కు వెళ్లి రూ.10వేలు సాయం అందచేశారు. ఆపదలో ఉన్న పేదవారికి సాయం అందిస్తున్న ఫౌండేషన్ సభ్యులకు బాధితుడి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

రెండు గ్రామాల్లో నాని ప్రచారం

గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు మండలం పెంజెంద్ర, చిత్రంలో గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) శనివారం రాత్రి ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ ప్రచారం చేస్తూ రెండు ఓట్లను ఫ్యానుకు వేయాలని అభ్యర్థించారు. గ్రామాల్లో ఆయనకు ప్రజలు సమస్యలు విన్నవించారు.

జగన్‌తోనే పారదర్శక పాలన



మండవల్లి: కుల, మతాలకతీతంగా పారదర్శక పాలన అందిస్తున్న సీఎం జగన్‌ను ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) పేర్కొన్నారు. మండలంలోని మూడుతాళ్లపాడు, ఆనందపురం, తక్కెళ్లపాడు గ్రామాల్లో శనివారం 41వ రోజు ప్రజా ఆశీర్వాదయాత్రలో డీఎన్నార్ పాల్గొన్నారు. ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ అగస్తీ ఆదివిష్ణు, ఏఎంసీ చైర్మన్ చేబోయిన వీర్రాజు, మూడుతాళ్లపాడు సర్పంచ్ ముత్యాల సులోచన మోహనరాజు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ విజయమే లక్ష్యంగా పనిచేయాలి

మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావు



సమావేశంలో మాట్లాడుతున్న మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావు



ఎంపీ అభ్యర్థి చంద్రశేఖరరావును సత్కరిస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్, పద్మావతి

పామర్రు: వైఎస్సార్ సీపీ విజయమే లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావు అన్నారు. స్థానిక విజయవాడ రోడ్డులోని ఆరేపల్లి కల్యాణ మండపంలో నియోజకవర్గ స్థాయి బూత్‌కమిటీ సభ్యులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులతో పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి మాట్లాడుతూ 2019–24వరకు మచిలీపట్నం పార్లమెంట్‌కు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రూ.11,513 కోట్ల నిధులను మంజూరు చేసి పార్లమెంట్ అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. అదేవిధంగా పామర్రు నియోజకవర్గానికి రూ.1,600 కోట్లు మంజూరు చేసి నియోజకవర్గ అభివృద్ధి చేశారన్నారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ రాష్ట్రానికి సీఎంగా జగన్‌ను గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత మనపై ఉందన్నారు. కేడీసీసీ బ్యాంక్ జిల్లా అధ్యక్షురాలు తాతినేని పద్మావతి మాట్లాడుతూ సంక్షేమ పథకాల సారథి అయిన సీఎం జగన్‌ను మనమందరం కలిసి మళ్లీ గెలిపించుకోవాలన్నారు. పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు చెప్పినదే కాకుండా చెప్పనివికూడా హామీలను అమలు చేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ పథకాలు మళ్లీ కొనసాగాలన్నా, పేదలు ఆర్థిక పురోభివృద్ధి సాధించాలన్నా సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గెలవాలనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తెరిగి రానున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎంపీ అభ్యర్థిగా సింహాద్రి చంద్రశేఖరరావును, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీలు దాసరి అశోక్‌కుమార్, గోగం సురేష్, ఈడ్పుగంటి రాజామణి, కాసాని వేద సుప్రజ, కొండేటి ఇందిర, జెడ్పీటీసీ సభ్యులు కె.స్వరూపరాణి, జొన్నల రామ్మోహన్ రెడ్డి, ఏసుగు వెంకట రమణకుమారి, రాజులపాటి పార్వతి, మండల సచివాలయ కన్వీనర్లు ముప్పిడి సురేష్‌రెడ్డి, నడకుదురు రాజేంద్ర, పరసా జగన్, సమ్మెట ఆంజనేయులు, జాజుల చిన్నారి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వరరావు, కళ్లం వెంకటేశ్వరరెడ్డి, యలమంచిలి గణేష్, రాజులపాటి రాఘవరావు, పామర్రు సర్పంచ్ కస్తూరి తదితరులు పాల్గొన్నారు.

సాధ్యమయ్యే హామీలతోనే సీఎం జగన్ మేనిఫెస్టో

గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని



ప్రచారంలో అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే కొడాలి నాని

గుడ్లవల్లేరు: సాధ్యమయ్యే హామీల మేనిఫెస్టోతో పాటు ఆ హామీలను అమలు చేసే తేదీలను కూడా ఎన్నికల ముందు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించటం ఆయన నిబద్ధతకు నిదర్శనమని గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) అన్నారు. శనివారం ఆయన శేరీ కల్వపూడి, కూచికాయలపూడి, పోలిమెట్లలో ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికీ పథకాలు అందాలంటే జగనన్నను గెలిపించాలని కోరారు. పేదలు, సామాన్యులు, మధ్య తరగతి ప్రజలు ఆత్మ గౌరవంతో జీవించాలంటే జగనన్నకు మద్దతు ఇవ్వాలని అభ్యర్థించారు. కుల, మత భేదాలు లేకుండా అన్ని వర్గాల ప్రజలకు జగన్ మేలు చేశారని తెలిపారు. గతంలో ఇచ్చిన హామీలను 99శాతం సీఎం జగన్ అమలు చేశారన్నారు. చేయగలిగే హామీలతోనే జగన్ మేనిఫెస్టో విడుదల చేశారన్నారు. చంద్రబాబు కూటమి మాత్రం దగాకు మారు పేరని దుయ్యబట్టారు. ప్రజల నమ్మకాన్ని పొందిన సీఎం జగన్ రెండోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. ఎన్నికల్లో ప్రజలందరూ ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లను వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా సింహాద్రి చంద్రశేఖరరావును గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఆయనకు ప్రజానీకం పూలమాలలతో స్వాగతం పలికారు. అభివాదాలు చేస్తున్న ఆయనకు మహిళలు అడుగడుగునా హారతులతో స్వాగతించారు. ఎన్టీఆర్ స్టేడియం వైస్ చైర్మన్ పాలేటి చంటి, వైఎస్సార్ సీపీ నాయకులు పాలడుగు రాంప్రసాద్, గిరి బాబాయ్, కేజే విక్టర్ పాల్, సూరపనేని కల్యాణ్, కొత్తూరి లక్ష్మీనారాయణ, దుగ్గిరాల శేషుబాబు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు శాయన రవి, క్రిస్టియన్ సెల్ ఉపాధ్యక్షుడు లింగం జాన్‌బెన్నీ, ఎంపీపీ కొడాలి సురేష్, వైస్ ఎంపీపీ పోలగాని రమాదేవి, వ్యవసాయ సలహా కమిటీ జిల్లా డైరెక్టర్ పెన్నేరు ప్రభాకరరావు, మండల బూత్ కన్వీనర్ కోటప్రోలు నాగు, కొండలమ్మ ఆలయ చైర్మన్ శేషం గోపి, ఎంపీటీసీ సభ్యులు కొడాలి కన్నమ్మ, మండా దిలీప్, సర్పంచ్‌లు కొత్తూరి వెంకట లక్ష్మి, కోగంటి రమాదేవి, అడుసుమిల్లి సత్యనారాయణ, కాలిశెట్టి అర్జునరావు, మేడేపల్లి రవికుమార్, నాయకులు మద్దాల చౌదరి, కోగంటి ధనుంజయ, మద్దాల రాజశేఖర్, పిన్నమనేని రాఘవేంద్రరావు పాల్గొన్నారు.



కొడాలి నానికి గజమాల వేసిన మహిళలు

చట్టాలపై అవగాహన అవసరం



సదస్సులో మాట్లాడుతున్న జిల్లా జడ్జి సుబ్రహ్మణ్యం

గుడివాడ టౌన్: సమాజంలో న్యాయ చట్టాలపై అవగాహన అవసరమని 11వ అదనపు జిల్లా జడ్జి జి.సుబ్రహ్మణ్యం అన్నారు. శనివారం స్థానిక హోమియో రీజినల్ రీసెర్చ్ సెంటర్ (ఆర్ఆర్ఐ)లో మండల న్యాయ సేవాధికార కమిటీ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోక్సో యాక్ట్, సెక్సువల్ హెరాస్‌మెంట్ అనే అంశంపై సూచనలు సలహాలు ఇచ్చారు. అదేవిధంగా పిల్లలపై జరిగే అకృత్యాలు, వాటికి సంబంధించిన చట్టాలు సైతం సమాజానికి తెలియాల్సిన అవసరం ఉందన్నారు. ఇవి తెలియడం వలన సమాజంలో నేరాల సంఖ్య తగ్గుతుందన్నారు. సమాజానికి పరిజ్ఞానాన్ని కూడా అందజేయగలుగుతామన్నారు. ముఖ్యంగా బాలికల మీద లైంగిక వేధింపులు జరిగినప్పుడు కొన్ని సమయాల్లో తల్లిదండ్రులకు కూడా చెప్పుకోలేని పరిస్థితులు ఏర్పడతాయన్నారు. ఆ సమయంలో చిన్నారులు ధైర్యంగా తమ పరిస్థితిని తల్లిదండ్రులకు వివరించగలగాలంటే చట్టాలపై వారికి అవగాహన తల్లిదండ్రులు కల్పించాలన్నారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి పి.గాయత్రి, ఆర్ఆర్ఐ ఇన్‌చార్జి డాక్టర్ రాజ్‌కుమార్, పోలీస్ అధికారులు, న్యాయవాదులు, కళాశాల అధ్యాపకులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలి



పెదమద్దాలి(పామర్రు): ప్రతిఒక్కరూ ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని అప్పుడే సమాజం శాంతియుతంగా ఉంటుందని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. మండలంలోని పెదమద్దాలి శివారు కొండాయపాలెంలో పునర్నించిన శ్రీ వీరాంజనేయస్వామి ఆలయాన్ని ఎమ్మెల్యే సందర్శించారు. ఆలయంలో ప్రత్యేకంగా పూజాధికాలను చేశారు. కార్యక్రమంలో స్థానికులు పెనుమాల శ్రీనివాసరావు(పీఎస్ఆర్), పీ కోటేశ్వరరావు, సుబ్రమణ్యం, జీ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీకే మద్దతు



పామర్రు: తమ సంక్షేమం కోసం కృషి చేస్తున్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికే క్రైస్తవుల పూర్తి మద్దతు ఉంటుందని ఏపీ క్రైస్తవ సంక్షేమ సంఘ అధ్యక్షుడు సాల్మన్ కొల్లాబత్తుల పేర్కొన్నారు. స్థానిక చాట్లవానిపురంలోని విజన్ లైఫ్ సెంటర్‌లో శనివారం మండల పాస్టర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రైస్తవులకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి అందించడం, పాస్టర్లకు గౌరవవేతనం, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, క్రైస్తవ విద్యార్థులకు ఉపకార వేతనాలు, ఉద్యోగాలలో రిజర్వేషన్లు అందించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. క్రైస్తవులను కించపరుస్తూ మాట్లాడటం, పాస్టర్లకు గౌరవవేతనం చట్ట విరుద్ధం అని మాట్లాడుతున్న చంద్రబాబునాయుడుకు ఎవరూ ఓటు వేయవద్దని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీ క్రైస్తవ సంఘ సభ్యులు టీ షాలేము రాజు, జీ సాల్మన్‌రాజు, ఎం.రవికుమార్, ఎం.చంటిబాబు తదితరులు పాల్గొన్నారు.

జగనన్నను ఆశీర్వదించండి



ముదినేపల్లిలో ప్రచారం చేస్తున్న దూలం స్వాతి, నాయకులు

ముదినేపల్లి రూరల్ : వైఎస్సార్ సీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి తిరిగి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టేలా ఆశీర్వదించాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) కోడలు దూలం స్వాతి, ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు ఈడే వెంకటేశ్వరమ్మ అన్నారు. ముదినేపల్లి గురజ రోడ్డులో వారు శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సంక్షేమం, అభివృద్ధి ప్రాతిపదికగా జగనన్న చేస్తోన్న పాలనతో అన్నివర్గాలు లబ్ధి పొందాయన్నారు. నవరత్న పథకాలు పేదల కుటుంబాల్లో ఆర్థిక వెలుగులు నింపడంతో పాటు వారి స్థితిగతులను పూర్తిగా మార్చివేశాయని చెప్పారు. ప్రతిపక్ష నేతలు మాయమాటలతో ఓట్లు రాబట్టేందుకు ముందుకొస్తారని, వారి మాటలను నమ్మవద్దని హెచ్చరించారు. జగనన్న తిరిగి ముఖ్యమంత్రిగా కొనసాగితేనే సంక్షేమ పథకాలు మరింత సమర్థవంతంగా అమలవుతాయన్నారు. ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులుగా దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్), కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్‌కు ఘన విజయం చేకూర్చాలని కోరారు. హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, సర్పంచ్ నిమ్మగడ్డ కైకమ్మ పాల్గొన్నారు.

దుర్గమ్మ ఆశీస్సులు అందరిపైనా ఉండాలి



తాడినాడలో కనకదుర్గమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే డీఎన్నార్

కలిదిండి: ప్రజలందరికీ దుర్గమ్మ ఆశీస్సులు ఉండాలి ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) ఆకాంక్షించారు. తాడినాడ గ్రామంలో కనకదుర్గా మల్లేశ్వర ఆలయంలో మల్లేశ్వరస్వామి, ఆంజనేయ విగ్రహానికి ఎమ్మెల్యే శనివారం ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు సాగి చిన్నబ్బాయి రాజు, అల్లూరి సూర్యనారాయణరాజు, సాగి వెంకట్రాజు, గాదిరాజు కిషోర్‌వర్మ రాజు, పెన్మెత్స నాగరాజు, జమ్ము సురేష్, శివాజీరాజు పాల్గొన్నారు. .

బీసీ సంఘం అధ్యక్షుడిగా ఆదివిష్ణు

గుడివాడ టౌన్: గుడివాడ నియోజకవర్గం బీసీ సంఘం అధ్యక్షుడిగా అగస్తి ఆదివిష్ణు ఎంపికైనట్లు ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం గౌరవాధ్యక్షుడు రావుల కొల్లు మల్లేశ్వరరావు తెలిపారు. శనివారం జరిగిన బీసీ సంఘం సర్వసభ్య సమావేశంలో అధ్యక్ష పదవికి ఎంపిక జరగగా ఆదివిష్ణు ఏకగ్రీవంగా ఎంపికైనట్లు తెలిపారు. ఇతర పదవుల్లో గతంలో పనిచేసిన వారే కొనసాగుతారని ఏ విధమైన మార్పులు లేవని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ బండారు రాధాకృష్ణ, యార్లగడ్డ గోవర్ధనరావు, ఎస్‌కే సయ్యద్, తుమ్మా రమేష్, టీవీ రమణకుమార్, కొడాలి పూర్ణచంద్రరావు, బి. సోమశేఖర్, నయనవరపు శేషుబాబు, వి. శ్రీనివాసరావు, టి. మల్లికార్జునరావు, బి. సూర్యనారాయణ, డి. వెంకటేశ్వరరావు, రామచంద్ర మూర్తి పాల్గొన్నారు.

టెన్త్ టాపర్లకు అభినందనలు

కైకలూరు: తల్లిదండ్రులు ఆలోచించి ప్రభుత్వ పాఠశాల్లో పిల్లలను చేర్పించాలని ఆటపాక నిమ్మగడ్డ నాగ భూషణం ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం ఎం.ముబిన్‌భాను కోరారు. ఇటీవల పది పరీక్షల్లో మండల స్థాయిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను శనివారం అభినందించారు. ఈ సందర్భంగా ముబిన్‌భాను మాట్లాడుతూ 600 మార్కులకు ఆర్ లలిత 580 మార్కులు సాధించినట్లు తెలిపారు. పి.రామచైతన్య 563, ఎం.అవినాష్ 557 మార్కులు సాధించారని చెప్పారు. మొత్తం 173 మంది పరీక్షలు రాయగా ఐదుగురికి 550 మార్కులకు పైబడి, 27 మందికి 500 మార్కులు పైబడి వచ్చాయన్నారు. 103 మందికి ఫస్ట్ డివిజన్, 18 మందికి సెకండ్ డివిజన్, 11 మందికి థర్డ్ డివిజన్‌లో ఉత్తీర్ణత సాధించారని పేర్కొన్నారు.

సుపరిపాలన సీఎం జగన్‌కే సాధ్యం



ప్రచారంలో ఎమ్మెల్యే కైలే సోదరి అనిత, ఎంపీ అభ్యర్థి చంద్రశేఖరరావు కుమారుడు రామ్‌చరణ్

పమిడిముక్కల: లంచాలు, అవినీతి, వివక్ష లేకుండా కులం, మతం, పార్టీలు చూడకుండా ఐదేళ్లు సుపరిపాలన అందించిన ఘనత సీఎం జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ సోదరి అనిత, ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావు కుమారుడు రామ్‌చరణ్ పేర్కొన్నారు. మండలంలోని మేడూరు గ్రామంలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించి ఓట్లు అభ్యర్థించారు. రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యే అభ్యర్థి కైలే అనిల్‌కుమార్, ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావును గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సర్పంచ్ గొర్కెపూడి స్వర్ణలత, ఎంపీటీసీ సభ్యులు వెలివెల నాగరాజు, మర్రి దుర్గారావు, గుర్విందపల్లి వంశీ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు యలమంచిలి గణేష్, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ శౌంతి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ కొడమంచిలి మహేష్, నాయకులు గొర్కెపూడి బుజ్జి, యేనుగ మస్తాన్‌రావు, మినుకూరి శ్రీనివాసరావు, అక్కినేని సతీష్, ఆనంద్, వంశీకృష్ణ పాల్గొన్నారు.

మహిళల అభ్యున్నతికి వైఎస్సార్ సీపీ ప్రాధాన్యం

ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్



కూచిపూడి ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

కూచిపూడి(మొవ్వ): మహిళల అభ్యున్నతికి ప్రాధాన్యం ఇచ్చిన వైఎస్సార్ సీపీని రానున్న ఎన్నికల్లో మళ్లీ ఆశీర్వదిస్తే మరింత మహిళా సాధికారత సాధించవచ్చని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ పేర్కొన్నారు. శనివారం మొవ్వ మండలం కూచిపూడి గ్రామంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మ ఒడి, వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత, కాపు నేస్తం లాంటి అనేక సంక్షేమ పథకాలు అందాలన్నా సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాలన్నారు. మేనిఫెస్టోను ఓ పవిత్ర గ్రంథంగా భావించి హామీలు అమలు చేసిన చరిత్ర ఉన్న ఏకైక పార్టీ వైఎస్సార్ సీపీనే అన్నారు. అలాగే రానున్న ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓట్లను రెండు ఫ్యాన్ గుర్తులపై వేసి ఎమ్మెల్యేగా తనను, మచిలీపట్నం ఎంపీగా సింహాద్రి చంద్రశేఖరరావు గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ కొండేటి ఇందిర, జెడ్పీటీసీ సభ్యురాలు రాజులపాటి పార్వతి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు రాజులపాటి రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు మంచి జరగాలంటే వైఎస్సార్ సీపీకి ఓటు

కనుమూరు(పామర్రు): పేదలకు మంచి జరగాలంటే రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి ఓటు వేసి గెలిపించుకోవాలని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అన్నారు. మండలంలోని కనుమూరు, కురుమద్దాలి, బల్లిపర్రు, పెదమద్దాలి గ్రామాల్లో శనివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల ఆర్థిక పురోభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో సీఎం జగన్ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేశారన్నారు. మ్యానిఫెస్టో పేరిట ప్రతిపక్ష నాయకులు కుటిల రాజకీయాలకు తెర లేపుతున్నారన్నారు. పద్నాలుగేళ్లు అధికారంలో ఉన్న చంద్రబాబు ఎన్ని ఉద్యోగులు ఇచ్చారని ప్రశ్నించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయిన తర్వాత 4.5లక్షల ఉద్యోగాలు ఈ ప్రభుత్వంలో ఇచ్చామన్నారు. రూ.2.65 లక్ష కోట్లను నేరుగా లబ్ధిదారులకు వివిధ సంక్షేమ పథకాల రూపేణ అందించామన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎంపీ అభ్యర్థిగా సింహాద్రిచంద్రశేఖరరావును, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, జెడ్పీటీసీ సభ్యురాలు కె.స్వరూపరాణి, వైస్ ఎంపీపీలు ఆరేపల్లి శ్రీనివాసరావు, ఆరుమళ్ల రమాదేవి, ఎంపీటీసీ సభ్యులు తాడిశెట్టి శ్రీనివాసరావు, పీరత్న కుమారి, కాకొళ్లు రాజ్యలక్ష్మి, కో–ఆప్షన్ సభ్యుడు ఎండీ హస్మతుల్లా, పీఏసీఎస్ అధ్యక్షుడు ఎం విశ్వేశ్వర శర్మ, నాయకులు యార్లగడ్డ రవీంద్రబాబు, సురేష్, నాగరాజు, రాజశేఖర్, రాణి, ప్రసాద్, రాంప్రసాద్, వెంకటేశ్వరరావు, రాజు, సురేష్‌రెడ్డి, బొమ్మారెడ్డి కృష్ణారెడ్డి, జయరాజు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను సన్మానించిన కనుమూరు గ్రామస్తులు

మంచి చేసేవారిని ఆశీర్వదించండి



జాన్‌పేటలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్ సతీమణి వీరాకుమారి

కైకలూరు: నియోజకవర్గ ప్రజలకు మంచి చేసిన నాయకులను ప్రజలు ఆశీర్వదించాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) సతీమణి వీరాకుమారి కోరారు. ఆటపాక పంచాయతీ పరిధి జాన్‌పేటలో శనివారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేగా దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్), ఎంపీగా కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్‌కు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు. ఎంపీటీసీ సభ్యులు పట్టపు బాలమ్మ, తమ్మిశెట్టి లక్ష్మి, నాయకులు కూనవరపు సతీష్, విజయ్‌కుమార్, శింగంశెట్టి రాము, పంజా నాగు, మదన్, విమల్, గుణ పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నసమారాధన

గుడివాడ టౌన్: శ్రీకృష్ణ యాదవ సేవాసంఘం సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా స్థానిక కరుణాపీఠం వృద్ధాశ్రమంలో అన్నసమారాధన చేసినట్లు సంఘం అధ్యక్షుడు పుట్టి హరికుమార్ శనివారం తెలిపారు. పళ్లపోతు వెంకట నాగబాబు వితరణతో ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఏఎస్సై వి.భాగ్యవతి, బొగ్గారపు తిరుపతయ్య, కె.హరిబాబు, జాజుల తాతారావు పాల్గొన్నారు.

– మజ్జిగ పంపిణీ

ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్‌క్లబ్ గుడివాడ ఆధ్వర్యంలో స్థానిక ఏలూరు రోడ్ నాగవరప్పాడు వద్ద బాటసారులకు మజ్జిగ పంపిణీ చేసినట్లు క్లబ్ అధ్యక్షుడు మెరుగుమాల శివరామకృష్ణ తెలిపారు. క్లబ్ సభ్యులు మెరుగుమాల హనుమంతరావు, రవితేజ వితరణతో ఈ పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు.